# వాళ్ళూ, నేనూ

రెండోఫారం చదువుకుంటున్న రోజుల్లో వెంకట్రావూ బుచ్చిబాబూ తంబిగాడూ నేనూ చాలా స్నేహంగా వుండేవాళ్లం. అప్పటికి నాకు పన్నెండు పదమూడేళ్లు. మిగిలినవాళ్లు కూడా షుమారుగా నా యీడూ—అంత కన్న ఏ కాస్తో ఎక్కువో-తక్కువో.

బుచ్చిబాబు నల్లగా చింత మొద్దల్లే వుండేవాడు. ఎంత చదివినా వాడి తలకెక్కేది కాదు. ఎప్పుడూ ఎవర్నన్నా తందామా కొడదామా అనే వాడి ఆలోచన. వాడికి ఎవరిమీదన్నా కోపం ఎక్కువగా వొచ్చేసరికి పొడిచేస్తానని కత్తితియ్యటానికి కూడా సిద్ధపడేవాడు! స్టంటుసినిమాలు వొస్తే రోజూ ఎట్లాగన్నా సరే రెండు ఆటలూ చూసేవాడు. వెంకట్రావు వొట్టి అమాయకుడు. అమాయకత్వం అని పూర్తిగా చెప్పలేము కాని - ఆ అమాయకత్వంలోనూ కొంత గడుసుతనం వుంది. కొన్ని కొన్ని విషయాల్లో మాత్రం ఆ అమాయకత్వం పూర్తిగాబయటపడి పోతుంది. వాళ్ళనాన్నగారుప్లీడరు. వాళ్లకు మంచి ఇల్లూ-కావల్సినంత డబ్బూ వున్నై. కారు కూడా కొంటున్నామని ఎప్పుడూ అనేవాడు-ఐతే ఇంతవరకూ కూడా కొనలేదనే అనుకుంటాను. తంబి గాడికి పేరేదోవుందిగాని ఆపేరుతో మేమెవ్వరమూ పిలవం. వాణ్ణి వాళ్లింట్లో అందరరూ 'తంబీ' అని పిలుస్తారు. ఆ పేరే వాడికి సార్థకమయిపోయింది. మొత్తానికి మాలో ఎవడికీ చదువు మీద ఆసక్తి వుండేది కాదు. క్లాసులో నలుగురమూ వొక్క-చోటే

**రావి కొండలరావు**

కూచోటం— బాతాఖానీ వేసుకోటం— మేష్టారిచేత దెబ్బలు తినటం—ఇదే క్లాసులో భాగోతం.

ఒకనాడేంజరిగిందంటే ఇంగ్లీషు మాష్టారు ఇంగ్లీషుపద్యాలు కంఠతా పెట్టుకు రమ్మని - వప్పజెప్పుకుంటూవున్నారు. క్లాసులో అందరూ చెప్పారుగాని మేం నలుగురమూ తప్పాం. నాకసలు ఏ పద్యమో తెలీదు. బుచ్చిబాబు చదివాట్టగాని మేష్టారిముందు నిలబడి చెప్పలేకపోయాడు. తంబిగాడు నరేసరి—పోతే మాలో ఏదో కాస్త చెప్పగలిగినవాడు వొక్క-వెంకట్రావే. అంటే పద్యంలో మొదటి 'లైను' అనేసి పూరుకున్నాడు. మేష్టారు అందించారు గాని వాడి కసలు వొస్తేగా— దాంతో నలుగురికీ జరగవల్సిన పూజ జయప్రదంగా జరిగిపోయింది. మేష్టారు బెత్తాం తీసుకుని 'రువ్వ్'మనేట్టుకొట్టి నలుగుర్నీ బెంచీలమీద నిలబెట్టారు. ఆడపిల్లలూ మొగపిల్లలూ అందరూ హేళన చెయ్యసాగారు. బుచ్చిబాబు బెంచీమీద నించుని మేష్టారి మీద పచ్చి బూతులు గొణుక్కోటం ప్రారంభించాడు.

"ఎవడ్రా ఆ గొణుగుడూ?" అని మేష్టారు అరిచారు.

గొణుగుడు ఆగిపోయింది.

"వెధవల్లారా -సంవత్సరమంతా బెంచీలమీదే నిలబెట్టేస్తాను. జాగర్త" మేష్టారు కొత్తపాఠం ఆరంభించారు. మళ్ళీ గొణుగుడు వినబడ్డది. మొదట్లో ఆయన వినలేదు గాని-తర్వాత విని "చెబుతూవుంటే ఎవడ్రా ఆ గాడిదా?" అనేసరికి ముందు కూచున్న వో 'మంచి వెధవ' నాకేసి చెయ్యి చూపించాడు.

"ఏం రోయ్ - నోరు కొవ్వింద్రా - గాడిదవెధవా - తిన్న దెబ్బలు..."

"నేను కాదండీ" అన్నాను.

"మరెవడు?"

"అదేమో. అదేం గొణుగుడో నాకు వినబట్టంలేదు."

"చెవిటి రాస్కెల్ - వినబడుతుంది - వినబడుతుంది. మళ్ళీ కానీ చూస్తాను."

తర్వాత ఆ గొణుగుడు ఇహ వినబడనేలేదు.

నేను బెంచీమీద నించుని వున్నంతసేపూ శాంత నావేపు జాలిగా చూస్తూనేవుంది. శాంత

# ★ వాళ్లూ, నేనూ ★

మా పక్కింటివాళ్ల అమ్మాయి. పొడుగ్గా నల్లగా జడ - పెద్ద కళ్లూ- తెల్లగా అందంగా వుండేది. మేష్టారు పద్యాలు వప్పజెప్పకుంటారన్న సంగతి నిన్న సాయంత్రం శాంతే చెప్పింది. ఆ పద్యాలేమిటో-ఎక్కణ్ణుంచి ఎంతవరకు చదవాలో అన్నీ చెప్పింది. ఐతే నేను 'వూఁ' అన్నానుగాని వెంటనే మరిచిపోయాను. "అనవసరంగా మేష్టారి చేత దెబ్బలు తినకు. రాత్రంతా చదివేయ్" అని కూడా శాంత నన్ను హెచ్చరించింది. ఇప్పుడా అమ్మాయి చూసే జాలిచూపులో అర్థం - తను చెప్పినా కూడా నేను వినక మేష్టారి చేత దెబ్బలు తిన్నాననే-కాబోలు.

బడి ఐపోయిన తర్వాత బుచ్చిబాబు చరచరా వెళ్ళి ఎవడయితే తను గోణిగాడని తనమీద చెప్పాడో వాణ్ణి చాచి వొక్క లెంపకాయ కొట్టాడు. వాడు కెవ్వుమని అరిచాడు. "పోయి నీ తాత్తో చెప్పుకోరా" అన్నాడు బుచ్చి. నేనెంత చెప్పినా వినకుండా వాణ్ని తిడుతూనే వున్నాడు. ఆ కుర్రాడు ఏడుస్తూనే తాత్తో చెప్పుకోటానికి పోయాడు.

"వాడు మధ్యాన్నం మేష్టారితో చెప్పి తన్నిస్తాడ్రా" అన్నాడు వెంకట్రావు.

"ఎవడు? వాడా? ఎవర్ని తన్నిస్తాడు? చూస్తాగా - మొగ్గలు కొట్టిస్తాన్రా - గడ్డంమీద పిడికిలితో వొక్కటిచ్చుకున్నానంటే మైలు దూరం తుళ్లాలి. స్టంటుసినిమాల్లో నువ్వు చూశావా - అదీ అట్లా అవుతాడు మనిషి. రక్తం కక్కుతాడ్రా రక్తం-" అంటూ పేల్తున్నాడు బుచ్చి.

"వూరుకుందూ ఏదో వాడికి వార్నింగ్ ఇచ్చిపంపించివుండవలసింది" అన్నాను నేను.

"పోరా నువ్వొట్టిచాతకానివాడివయిపోయావు, లేకపోతే క్లాసులో ఆ వెధవ అట్లా తను మహా చూసినట్టు నీమీద చెబితే - చచ్చినట్టు నోరు మూసుకున్నావు. అదే నన్నంటే చెప్పివుందును - అక్కడే."

శాంత నా పక్కనుంచే వెళ్ళిపోయింది. నన్ను చూడలేదుగాని- చూసి వూరుకున్నట్టు మాత్రం నాకు తెలుసు. ఈ ఆడపిల్లల్లో వొకటుంది. ఇంటిదగ్గిర ఎంత చనువుగా మాట్లాడుకుని-ఆడుకున్నా వీధిలో ఎప్పుడన్నా కనబడితే బొత్తిగా ఆ మనిషి తెలియనట్టే ప్రవర్తిస్తారు. అదేమిటి !

"మధ్యాన్నం స్కూలుకు నేను రాను" అన్నాను.

"ఏంరా ?" అన్నాడు వెంకట్రావు.

"దడుచుకున్నావ్రా - పిరికిపందల్లో ఫస్టు" అన్నాడు బుచ్చి.

"ఎందుకురా రావూ?" అని అడిగాడు తంబి.

"రావాలని లేదు" అన్నాను.

"రారా తమాషా చూద్దాం" అన్నాడు బుచ్చి.

అందరం ఎవరిళ్లకు వాళ్లం పోయాము. ఇంటిదగ్గిర శాంత కనుపించింది. నన్ను చూసి తనలో తను మాట్లాడుకోటం ప్రారంభించింది. "వొకసారి చెబితే వినిపించుకోనక్కర్లా? కాస్సేపు చదువుకుంటే ఏం? ఏం మునిగిపోయిందని?"

"చదివాను కాని అక్కడ చెప్పలేకపోయాను" అన్నాను

శాంత నవ్వింది.

"కోశాననుకుంటున్నావు కదూ ?"

"సరే లేదులే. చదువుకో. వొస్తాను"

"శాంతా" అని పిలిచాను.

వొచ్చి "ఏం?" అన్నది.

"మధ్యాన్నం స్కూలుకు రాను."

"ఐతే ?"

"నువ్వు సెలవుత్తరం ఇచ్చేస్తావా ?"

"నాకు తెలీదు" అనేసి వెళ్లిపోయింది.

పుస్తకాలు పడేసి-భోజనం ఐన తర్వాత శాంతకోసం వెళ్లాను. శాంతా వాళ్ల ఇల్లుచూట్టానికి చాలా బావుంటుంది. ఇంటిముందు చిన్న గేటూ - లోపల విశాలమయిన తోటా - పొగడచెట్లూ - పూల మొక్కలూ - ఎంతో అందంగా వుంటుంది. నేను వెళ్లేసరికి పొగడ చెట్టునీడలో శాంత కనుపించింది. నన్ను చూసి చిరాగ్గా "నేను ఇవ్వనని చెప్పానుగా" అన్నది.

"అదికాదు శాంతా-నీ నోట్సు ఓసారివ్వు. చదువుకుంటాను."

"ఏం నోట్సు?"

"—తెలుగు...రాసుకుని ఇచ్చేస్తాతే"

"ఏం బుద్ధొచ్చేసిందా?"

"వొచ్చినట్టే. త్వరగా ఇవ్వు మరి."

లోపలకు పోయి నోట్సు తెచ్చి ఇచ్చింది. ఇంటికి వెళ్ళి రాయని నోట్సు రాయటం ప్రారంభించాను. వెంటనే ఎందుకు రాస్తున్నానా అనిపించింది. ఓ పేజీ రాసి మూసేశాను. వెధవది! నోట్సు రాయటం ఏమిటి? పాఠాలు చదువు కుంటే చాలదూ? అనిపించింది.

ఆ మధ్యాన్నం క్లాసుకు వెళ్లటం ఆలస్యమయింది. వెళ్ళేసరికి బుచ్చిగాడు బెంచీమీద నిలబడివున్నాడు. వాడి రెండు కళ్ళవెంటా నీరు కారిపోతున్నది. నన్ను చూసి మేష్టారు లోపలకు రానివ్వలేదు. "మరో అరగంట పోయిరారా వెధవా" అన్నారు. ఆయన ఎందుకో మహా కోపంగా వున్నారు.

"లేదండి. మా నాన్నగారు ఓ పని చెప్పారు. అంచాత ఆలస్యం ఐంది" అన్నాను.

"వెళ్ళి మీ నాన్నగారిచాత అట్లా రాయించుకురా."

నేను చెప్పినకారణం అబద్ధమని ఆయనకు తెలిసిపోయింది!

"లేరండీ-వెంటనే వూరికెళ్లారు" మా నాన్నగారు వూరికెళ్లటం నిజమే!

"ఏ వూర్రా?"

"కాకినాడ."

"ఎందుకూ?"

"తెలీదండి."

"ఎప్పుడొస్తారు?"

"తెలీదండీ."

"దొంగ వెధవా" అని కాస్సేపు నామొహం చూసి "వొచ్చి నీ చోటులో నిలబడు" అన్నారు.

క్లాసులోకి పోయి నించున్నాను. మేష్టారు ఏదో పాఠం చెప్పటంలోకి దిగారు - నేను ఆలోచించటంలోకి దిగాను. పొద్దున్న ఆ 'వెధవ' మొహం మహా గర్వంగా కనిపిస్తున్నది. మేష్టారు పెద్దకోపంతో వున్నారు. బుచ్చిగాడు ఎప్పుడూ లేదు ఏకధారగా కంటికీ మంటికీ ఏడుస్తున్నాడు. వాణ్ని తప్పకుండా మేష్టారు చావబాదివుంటారు. పాపం నానుంచేకదా వాడికీ బాధంతా! వొద్దురా అంటే వినకుండా వాణ్ని కొట్టాడు. బుచ్చిగాడికేసి చూశాను. వాడు తదేకంగా ఎటో చూస్తూ ఆలోచిస్తున్నాడు. కంటివెంబడి నీళ్లు ఆగిపోయినయ్ గాని చారలుమాత్రం బాగా కనుపిస్తున్నై. కళ్లు ఎర్రగా వున్నయ్. జుట్టంతా రేగిపోయి వుంది. వాణ్ని చూడగానే నాకు ఏడుపొచ్చినంత పనయింది. తమాయించుకుని వూరుకున్నాను.

ఆ పిరీడు ఎప్పుడయిపోయిందో- మేష్టారు ఎప్పుడు వెళ్ళిపోయారో నాకు తెలియలేదు. తర్వాత పిరీడు డ్రిల్లు. బుచ్చిగాడు బెంచీమీద లేడు - కిందనే కనుపించాడు. నాతో మాట్లాడలేదు. నామీద కోపం వొచ్చింది కాబోలు అనుకున్నాను. డ్రిల్లు క్లాసుకు పోవటానికి బయటికొచ్చాను. బుచ్చిబాబు నా వెనకాలే బయటికొచ్చి - చాలా సీరియస్‌గా "వొరే - ఇంటికి పోతున్నాను. బడివిడిచిపెట్టేసిన తర్వాత తోటలో కలుసుకుందాం." అని వెళ్లిపోతూ - "వాళ్ళతోకూడా చెప్పు" అన్నాడు.

"డ్రిల్లుమాష్టారితో చెప్పొద్దుట్రా?" అన్నాను. వాడు సమాధానం చెప్పకుండా చకచకా సాగిపోయాడు.

డ్రిల్లుక్లాసుకు పోతూవుంటే దార్లో వెంకట్రావు చెప్పాడు. బుచ్చి పొద్దున్న కొట్టినట్టు ఆ కుర్రాడు మేష్టారితో చెప్పి-దవడ చూపించి ఎట్లా వాచిందో కూడా చూడమన్నాట్ట - మాష్టారు మండిపోయి బుచ్చిగాణ్ని అందిన చోటున 'ఛెళ్లు' మని చరిచారుట - వాడు 'లబోదిబో' మంటున్నా కూడా ఆయన వినిపించుకోలేదుట. ఈసారి మళ్ళీ ఇటువంటివి వింటే బుచ్చిగాణ్ని హెడ్మాష్టారితో చెప్పి స్కూలునుంచి బయటకు పంపేస్తారుట కూడా! "పాపం" అన్నాడు ఆఖరుకు.

ఇదంతా నానుంచేకదురా వాడికీ? అన్నాను.

"నీ నుంచి ఏమ్రిటా? ఆ వెధవ చూడూ ఎంతపని చేశాడో"

తంబిగాడు కూడా వొచ్చి మాలో జేరాడు. ఇంతలో డ్రిల్లు

మీ మధురానందం కొరకు
న్యూట్రైన్
శ్రేష్ఠతగల
మిఠాయిలు
ది న్యూట్రైన్ కన్‌ఫెక్షనరీ కం. లిడ్., చిత్తూరు - ఆంధ్ర.
Nutrine
Quality
SWEETS
మద్రాసు ఆఫీసు - 254, లింగిచెట్టివీధి, జి.టి. ఫోన్ 3510.

# ★ వాళ్లూ, నేనూ ★

క్లాసు దగ్గిరై పోయింది. సాయంత్రం తోటలోకి రమ్మని బుచ్చి చెప్పా డని చెప్పాను. ఇద్దరూ వొస్తా మన్నారు. ఆ డ్రిల్లుపిరీడూ ఆ తర్వాత పిరీడూ కూడా నాకేమీ తల కెక్కలేదు. నా ఆలోచనంతా బుచ్చిగాడిమీదా - మేష్టారిమీదా ఆ పెధవమీదానూ.

సాయంత్రం ఇంటికొచ్చి పుస్త కాలు పెడుతూంటే "బజారు కెళ్లిరా"అన్నాడు మాఅన్నయ్య. చచ్చాను! వాడెందుకు రమ్మ న్నాడో? వాడితో ఏమీ మాట్లా డలేదు కూడా.

"ఇప్పుడా?" అన్నాను.

"మరెప్పుడు పోతావ్? కాఫీ పొడరు కావాల్ట"

"పొద్దున్నకు కదా - తర్వాత వెళతాను."

నా మాట అన్నయ్యవిన్నాడు. అమ్మ ఏదో టిఫిన్ చేసిపెట్టింది. అది తినేసి తోటలోకి పరుగెత్తాను.

ఆ తోట పూరవతల వుంది. తోటనిండా మావిడిచెట్లూ - మర్రి చెట్లూ - నారేడుచెట్లూ - రక రకాలచెట్లు బోలెడన్ని వుంటాయి. ఆ తోట ఎవరిదో మాకు తెలీదు. ఆ తోటలో మామిడి చెట్లు ఎప్పుడూ కాయవు. అసలు పువ్వు పూయటమే నేనెరగను ఆ తోటకు 'మాలి' అన్నవాడెవడూ అక్కడ కనబడడు. తోటలోకి వెళ్తూ రావ టానికి ఫర్వాలేదు కాని-కొమ్మలూ అవీ విరిచినట్టూ - తోట పాడుచేసి నట్టూ తెలుస్తేమాత్రం మక్కెలు విరగ్గొట్టేస్తారుట! ఐతే అట్లా విర గ్గొట్టే అధికారం ఎవరికుందో నాకు తెలీదు. ఆ తోటనిండా పాము పుట్టలు బోలెడున్నాయికాని పాములు సాధారణంగా కనుపించవు. మర్రిచెట్లమీద దయ్యాలు కూడా వున్నాయని అందరూ చెబుతారు గాని చూసినట్టు రూఢిగా చెప్పినవా ళ్ళెవరూ లేరు. దయ్యాలభయం మాకూ వున్నది. కాని మనుషులు వొస్తూపోతూ వుంటారు కాబట్టి ఆ భయం అంత వుండేదికాదు. తోట లోకి ఎప్పుడు వెళ్ళినా చీకటి మరో అరగంటకు పడుతుందనగా మేము ఇళ్ళకు పోయేవాళ్ళం. సాధార ణంగా మేం తోటకు వెళ్లం - ఎప్పుడో కాని. అక్కడ మాకో 'ప్రత్యేకస్థలం' వుంది. ఎప్పుడు వెళ్ళినా అక్కడే వుంటాము. ఐతే ఈసారి నేను వెళ్లేటప్పటికి ఎవరూ అక్కడ కనుపించలేదు. ఇంకా రాలేదా ఏమిటనుకుని అటూ యిటూ చూడసాగాను. "కోవ్" మని వో కేక వినిపించింది. తంబి గాడి గొంతు అది - కాని మని షెక్కడా కనబడలేదు. చుట్టూ చూశాను. మళ్లీ కేక వినిపించింది.

"ఎక్కడ్రా?" అని అరిచాను. సమాధానం రాలేదు. ఒకవేళ ఏ దయ్యమన్నా తంబిగాడి కంఠంతో అరుస్తున్న దేమోనని భయం వేసింది.

"తంబి" అని పిలిచాను - నిదా నంగా.

"కోవ్" అన్నాడు. మళ్లీ పిలి చాను.

"ఇటు రారా" అని వినిపించింది. చుట్టూ చూశాను. అన్నీ చెట్లూ పొదలూ పుట్టలూ తప్ప ఇంకేమీ కనుపించటంలేదు. మర్రిచెట్టుమీద కొమ్మలు టపటపా కొట్టుకున్నయ్. ఏమిటో అని అటు చూశాను. కొమ్మమీద తంబిగాడు కనుపిం చాడు. పరుగెత్తాను.

"ఎక్కరా" అన్నాడు.

"బుచ్చిగాడూ - వెంకట్రావూ.."

"వున్నార్రా. రా - జాగర్త - నిశ్శబ్దంగా ఎక్కు."

ఆ చెట్టు ఎక్కటం నాకు చాత కాలేదు. తంబిగాడు నవ్వి "అదే మిట్రా చెట్టు ఎక్కటం రాదూ? అరే - అట్లాకాదు. దానిమీద కాలు వెయ్యి. ఆఁ-అట్లా-జాగర్త- గట్టిగా మీదికొమ్మ పట్టుకో... రైట్."

శ్రమపడుతూ చెట్టు ఎక్కాను. "ఇదేమిట్రా ఎప్పుడూ లేంది ఈ చెట్టు ఎక్కారూ?" అని అడిగాను.

"ష్ - వూరుకో. దానికంతా పెద్ద ప్లానువుంది" అన్నాడు తంబి గాడు.

"వాళ్ళేరీ?"

"అటుపక్క వున్నారు. పద పోదాం. జాగర్తగా నా వెనకాలే కొమ్మపైనుంచి రా."

వాడి వెనకాల బయల్దేరాను. కొమ్మలు చాలా లావుగావుండి వంకర తిరిగివున్నయ్. దట్టంగా ఆకులూ. ఏ పాములన్నా కొమ్మ లకు చుట్టుకుని వున్నాయేమోనని నా భయం. తంబిగాడు ఆకుల్లోంచి దూసుకుంటూ - ఎంతో పరిచయం వున్నవాడల్లే పోతున్నాడు. ఆ మహారణ్యంలోకి చొచ్చుకుని కొంత దూరం పోయాం. అక్కడ ఆగాడు

తంబి. "ఇప్పుడు పైకి ఎక్కాలి - జాగర్త" అన్నాడు.

నాకు ఆశ్చర్యంవేసింది. "ఎట్లా తెలుసురా నీకూ?" అనడిగాను. వాడు నవ్వి "ప్రాక్టీసురా" అన్నాడు.

పైకి ఎక్కాము. అక్కడ బుచ్చీ వెంకట్రావూ కొమ్మలమీద ఆకుల మధ్య కూచున్నారు. మనుషులు కూచోటానికేనా అన్నట్టు కొమ్మలు అక్కడ ఏర్పడివున్నై. నన్ను చూసి "ఏంరా ఇంత ఆలస్యం?" అన్నాడు బుచ్చి. నేను సమాధానం ఇవ్వలేదు. వాడి మొహం ఇంకా సీరియస్‌గానే వుంది. కళ్లు చింత నిప్పులల్లేనే వున్నయ్. కూచున్నాను. చుట్టూ ఆకులే తప్ప ఇంకేం కనుపించటంలేదు. చెట్టుమీద కొంగలు శబ్దం చేస్తున్నయ్. మా చుట్టూ గబ్బిలాలు తిరుగుతున్నయ్.

"ఇదేమిట్రా ఇవాళ ఈ భయంకరమయిన చోటు చూశారు?" అన్నాను బుచ్చితో. వాడు వెనక్కి తిరిగి రెండు చేతుల్తోనూ ఆకుల్ని పక్కకులాగి - మధ్యగుండా తల పెట్టి అవతలకు చూసి - "ఎవ్వరూ లేరులే" అన్నాడు.

ఆ తర్వాత చాలాసేపు బుచ్చిగాడు, మేమూ అనేకవిధాలుగా ఆలోచనలు చేశాము. మేష్టారిమీద ఏదో విధంగా కసి తీర్చుకోవాలంటాడు బుచ్చిగాడు. మేష్టారు తన్ను కొట్టినందుకు వాడికి దహించుకుపోతున్నది. మేష్టారి తప్పే అట్టే లేదని వాణ్ణి వొప్పించడానికి మా కు తాతలు దిగొచ్చారు. ఎక్కడికన్నా పారిపోయి సుఖంగా ఉంటానన్నాడు బుచ్చిగాడు. మనం ఈ వయస్సులో ఎక్కడికి పోయి చేసేదేమీ లేదని నే నన్నాను. వాడు కూడా కొంచెం మెత్తపడ్డట్టు కనిపించాడు. తన మనస్సులోని బాధ అంతా వెళ్లగక్కుతూ ఇంకా ఏవేవో చెప్పాడు. కాని మా చర్చలు ఎంతకీ తెగలేదు. ఏం చేయడానికి పాలు పోలేదు. చీకటిపడబోతోంది. ఇంక ఇళ్లకు పోదామనుకున్నాము.

"దిగండిపోదాం" అని ముందు దారితీశాడు బుచ్చి. ఆ వెనక తంబీ, తర్వాత వెంకట్రావూ, తర్వాత నేనూ దిగాము.

ఎక్కటంకంటే దిగటమే కష్టంగా వుంది. మేము దిగేసరికి చెట్టుమీద ఆకులు 'గలగల' మని చప్పుడయినయ్.

"ఎవడ్రా అది?" అన్నాడు తంబి పైకి చూస్తూ.

"దెయ్యాలేమో" అన్నాడు వెంకట్రావ్.

"నీ మొహం. వూరుకోరా - దయ్యంఐతే. దిగిరమ్మను. వొక్కపోటుపొడిచి చూపిస్తాను." అని అరిచాడు బుచ్చి. ఆ దయ్యం దిగి రాలేదు. ఇంటివేపు బయల్దేరాం. రెండడుగులు వేశామో లేదో పెద్ద పాము వొకటి పుట్టలోకి పోతూ కనపించింది!

"పదండ్రా త్వరగా పోదాం" అన్నాడు వెంకట్రావు భయపడుతూ.

"ఇది 'వెరీ డేంజర్ ప్లేస్'" అన్నాను.

"ధైర్యం వుంటే దెయ్యాలూ పాములూ ఏమీ చెయ్యలేవు" అన్నాడు బుచ్చి.

"పడికాయిలే" అని తాళం వేశాడు తంబిగాడు. రోడ్డుమీదికొచ్చేశాం. చీకటి పడటానికి ఇంకా చాలా టైముంది.

"సరే - జాగర్త, వొస్తాను" అనేసి బుచ్చిగాడు త్వరత్వరగా వెళ్లిపోయాడు. మేమూ వెనకాలే బయల్దేరాము. దార్లో ఏవో స్కూలు విషయాలూ ఇంటి భోగట్టాలూ మాట్లాడుకున్నాం. కాస్సేపటికి యింటికి చేరుకున్నాను. చాలసేపు బయటే అటూ ఇటూ పిచ్చిగా తిరిగాను.

లోపల్నుంచి అమ్మ కేక వేసింది. "అన్నం తినేసి చదువుకోకూడదూట్రా?" అని. 'ఆఁ' అని వెళ్తూ వుంటే - బుచ్చిగాడు పిలిచాడు!

"ఏంరా!" అన్నాను నెమ్మదిగా.

"బయటికి రా."

రోడ్డుమీద నించున్నాను. చుట్టూ చూసి ఎవరూ లేరని నమ్మకం కలిగాక అతి నెమ్మదిగా నాతో చెప్పాడు. వాణ్ని క్లాసులో మేష్టారు కొట్టినట్టు ఎవరో చెప్పారుట- దానిమీద వాడి నాన్నగారు కేకలు వేశారుట. తిట్టారుట. వీడు కాడీ అనీ ఎప్పుడూ చదవడనీ - అందర్నీ ఎప్పుడూ తిడుతూ కొడుతూ వుంటాడనీ కూడా వాళ్ళెవరో చెప్పారుట! ఆఖరుకు వాళ్ల నాన్నగారు వాణ్ని కొట్టి ఇంట్లోంచి బయటకు పొమ్మన్నారుట - భోజనమన్నా చెయ్యకుండా వీడు వొచ్చేశాట్ట! ఈ సంగతి చెప్పగానే నా మనస్సులో భయం, జాలి కలిగాయి.

"ఆఁ-రేపొద్దున్న నువ్వు బడి ఎగవెయ్యాలి."

# పరాభవం

మీకు చెప్ప బోయే, నాకు జరిగిన 'పరాభవాన్ని' తలుచుకుంటే ఒక్కొక్కప్పుడు నవ్వాలో, ఏడవాలో కూడా తెలియదు.

అవి నేను 'ఫోర్త్ ఫారమ్' చదువుకొనే రోజులు. మా అక్కయ్య పెళ్లి సంగతి మా యింట్లో పెద్దసమస్యమైకూర్చొంది. మా నాన్నగారు తిరిగి తిరిగి ఆఖరికి మేనరికమే కుదిర్చేరు. మా బావని నేను ఎప్పుడో చిన్నతనంలో చూచేను. మళ్లీ అతన్ని పెళ్లిలో చూడ్డమే. అందుచేత మా బావ; నేనుకలసిమెలసి మాట్లాడుకోవడం అంతగా లేదు.

పెళ్లిలో మా బావని బాగా చూచేను. అందరినీ ఆకర్షించేది అతనికున్న ఉంగరాల జుట్టే. ఆ ఉంగరాల జుట్టు అందరి

**జి. వి. రమణారావు**

కంటె నన్ను ఎక్కువగా ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు, అతిశయోక్తి అంతకన్నా లేదు.

అతని ఉంగరాల జుట్టు ఎలాగ వచ్చిందోనని అడగాలని తహతహలాడిపోయేవాణ్ని. కాని పెళ్లయిన కొత్తకదూ! నాకు అతని దగ్గరకు వెళ్లడంఅంటేనే సిగ్గు. ఇంక అతనితో మాట్లాడడం మాట వేరే చెప్పాలా! పోనిలే, మా అక్కయ్యచేత అడిగిద్దామంటే, మా అక్కయ్యకు నాకంటే ఎక్కువ సిగ్గు. ఎలాగ? పెద్ద 'ప్రోబ్లెమ్' వచ్చిపడింది. పోనిలే, ఆ ఉంగరాల జుట్టుకోసం, యింత [illegible] ఎత్తిపోవడం ఏమిటని ఒక్కొక్కప్పుడు నాలో నేను అనుకున్నా, మనస్సు ఊరుకుంటేగా? ఏదో, అనవసరమైన ఆవేదన పడేది.

అటువంటి ఉంగరాలజుట్టు మనకీ వుంటే ఎంత అందంగా, వుండేదో అనుకొని, తీయునికలలతో నిలువుటద్దంలో చూచుకొనేవాణ్ని. తీరాజూస్తే, జుట్టంతా 'ప్లెయిన్'. ఎక్కడా ముచ్చటకి చూద్దామంటే ఒక వంపు వుండేది కాదు. పైగా జుట్టువంగితేగా! నిట్టనిలువగా నుంచునేది. దానికోసం, నీళ్లు రాసి ఎంతో తంటాలుపడేవాణ్ని.

కాబట్టి, యీ విషయంగురించి తెలిసికోవాలని మంచి పట్టుదలగా వుండేది. కొన్నాళ్లయిన తరువాత సంక్రాంతిపండుగకి, మా బావని రమ్మని, రమ్మని రాయగా, ఆఖరికి వచ్చేడు. ఇంట్లో ఎప్పుడు చూచినా, ఉప్మాలు కాఫీలు వగైరాలు ఎప్పుడూ తయారవుతునే

## వాళ్లూ, నేనూ

"ఎగేసి?"

"అంతా చెబుతాలే. తోటలోనే కలుసుకుందాం. వెళ్తాను" అన్నాడు.

"ఎక్కడికి?"

"చెప్పలేను. ఎక్కడికోపోతాను"

"భోజనం?"

"ఏమీ అక్కర్లేదు. వొస్తా" వెళ్ళిపోతున్నాడు.

నాకు ఎంతో జాలివేసింది. ఏం చెయ్యను?

"వొరేయ్ - మాట."

"ఏం?" అంటూ వొచ్చాడు.

"వుండ్రా - నా దగ్గిర డబ్బులున్నయ్ - ఇస్తాను."

"ఒద్దులే. వుండనీ - నాకేం ఆకలిగాలేదు."

"ఊహూఁ - కాదు" అంటూ ఇంట్లోకొచ్చాను. ఆ నిమిషంలో వాణ్ని చూడగానే నాకు కలిగినంత జాలి ఇదివరకెప్పుడూ కలగలేదు. తీసుకొచ్చి వాడికి అన్నం పెట్టగలిగే స్వతంత్రం ఇంట్లో నాకు లేదు. పెట్టెలో అరణాలున్నయ్. తీసి వాడి కిచ్చాను. "ఐతే ఇంటికి మరి వెళ్లవ్?" అన్నాను.

"ఈ జన్మలో" అని డబ్బులు తీసుకుని వెళ్ళిపోయాడు. 'పాపం' అనుకున్నాను.

(సశేషం)

# వాళ్ళూ, నేనూ

(29-9-54 తేదీ సంచిక తరువాయి)

ఇంట్లోకొచ్చేసరికి అమ్మ కేకలు! "చదువుకోరా అంటే వినిపించుకోడు - అన్నానికి రాడు - వెధవా వెధవ స్నేహాలూనూ" అంటున్నది

"ఏంరా - దెబ్బలు కావాలే మిట్రా ?" అన్నాడు మా అన్నయ్య. మాట్లాడకుండా భోజనానికి పోయి-ఏదో తినేసి పుస్తకం పట్టుకుని కూచున్నాను. వొక్క పేజీ - వొక్కముక్క, ఒక అక్షరం బోధ పడలేదు. ఏదో ఆలోచన. పుస్తకం చేతిలోవుండే ... అట్లా ఆలోచిస్తూవుండిపోయాను ... టికి వీపు మీద 'ధన్న' మని గుద్దు పడ్డది.

'అమ్మో' అన్నాను.

"వెధవా - చదవరా అంటే ఇదా? వెధవ పరధ్యానం నువ్వూనూ" అంటూ అన్నయ్య మరోటి కొట్టాడు. అమ్మ కూడా తిట్టింది. అన్నయ్య రెండు మూడు సార్లు 'పోయి చావరాదూ' అని కూడా అన్నాడు.

"ఏ తోడిపిల్ల - ఆ శాంతను చూసి బుద్ధి తెచ్చుకో రాదూ? సిగ్గు, లజ్జా వుంటేగా" అన్నది అమ్మ.

"పోయి బస్‌స్టాండుదగ్గర మూటలు మోసుకో" అన్నాడు అన్నయ్య. 'అట్లాగే' అనుకున్నాను.

ఆ రాత్రి నిద్రపట్టటం అతి కష్టమయి పోయింది. ఈ ఇంట్లో వుండి ఈ బాధలు పడుతూ ఈ తిట్లు తింటూ వుండే కంటే - ఆ బస్టాండు దగ్గర మూటలు మొయ్యటమే ఉత్తమ మనిపించింది. లేకపోతే ఏ నూతిలోనో దూకి చస్తాను. ఈ

## రావి కొండలరావు

ఇంట్లో మాత్రం వాళ్ళతో క్షణం వుండను!

పొద్దున్నే లేచి మొహం కడుక్కుని కాఫీ అన్నా తాక్కుండా బయట పడ్డాను. అన్నయ్యను చూసే సరికి చంపేద్దా మన్నంత కోపంవొచ్చింది. బుచ్చిగా డెక్కడ వున్నాడో! రాత్రి ఎక్కడ పడుకున్నాడో! త్వరత్వరగా తోటలోకి పోయాను. అక్కడ వాడు వున్నాడు.

"బుచ్చీ" అన్నాను.

"ఆఁ - రా" అన్నాడు.

"రాత్రి ఎక్కడ పడుకున్నావ్ రా?" అనడిగాను.

"కోవెల్లో. ముందు తోటలోనే పడుకుందా మనుకున్నాను గాని వొక్కణ్ణి - భయంవేసింది. నాకు దయ్యాలన్నా ఏమన్నా భయం లేదనుకో - ఐనా ఎందుకో అనిపించింది. వొకవేళ దయ్యాలున్నా ఆంజనేయస్వామికోవెల్లోకి రావు. అంచాత అక్కడే పడుక్కున్నాను. తెల్లారి లేచి ఇక్కడ కొచ్చేశాను. ఆఁ - కాఫీ తాగావా?" అనడిగాడు.

"గాడిదగుడ్డు. కాఫీవొకటి ఆ యింట్లో" అని జరిగిన సంగతంతా చెప్పాను. అంతా విని - "అంతేరా ఈ పెద్దవాళ్లు - పద ఎక్కడికన్నా పోదాం. ఇంకోవూరు పోయి మనం కూలిపని చేసుకున్నా అడిగే వాడు ఎవడూ వుండడు."

"నిజం"

"రాత్రి నువ్వుయిచ్చిన డబ్బులు ఇంకా అట్లాగే వున్నయ్ పద పోయి కాఫీ తాగి వొద్దాం."

ఇద్దరమూ పోయి కాఫీ తాగి తోటలోకి వొచ్చాం. కాస్సేపటికి వెంకట్రావూ తంబిగాడూ పుస్తకాలతో దిగబడ్డారు!


కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
రెండు భాగములు
ఒక్కొక్క భాగం
వెల రూ 3-8-0
పోస్టుఖర్చు ప్రత్యేకం.

రాజూ - పేద
వెల రు. 2-0-0
తపాల ఖర్చు ప్రత్యేకం.

ఆంధ్రగ్రంథమాల
మద్రాసు-1.

" - వొరేయ్ - మేమిద్దరం ఈవూరు విడిచిపెట్టి పోతున్నాం"

"ఆఁ!" తంబిగాడికి అంత ఆశ్చర్యం వేసింది.

"అవున్రా. బుచ్చీ నేనూ పోతున్నాం. మీరు జాగ్రత్తగా వుండండి. మన సంగతులు మాత్రం ఎక్కడా అనకండి. వొకవేళ ఎవరన్నా మా గురించి అడిగితే 'మాకు తెలీదు' అని చెప్పండి"

"నిజం?"

"నిజమేరా. పోతాం" అన్నాడు సీరియస్‌గా బుచ్చి. తంబిగాడికి కళ్లలో నీళ్లు తిరిగి నంత పనయింది.

"వొరే... నేనో..." అన్నాడు నెమ్మదిగా.

"నువ్వెందుకురా? వొద్దు"

"అబ్బా. పదండ్రా నేనూ వొస్తాను. నాకు మాత్రం ఈవూరు ఏం బావుందని?"

"నీయిష్టం" అన్నాడు బుచ్చి.

"వొరే - అందరూ పోతుంటే నేను మాత్రం వుంటాన్రా? నేనూ వొచ్చేస్తాను" అన్నాడు వెంకట్రావు.

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.

కాంచనద్వీపం
వెల: రు. 1/8- లు.
తపాలా ఖర్చు ప్రత్యేకం.
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు-1

నాకు ఆశ్చర్యం వేసింది. వెంకట్రావు ఇంత మాట అంటాడని నే నూహించ లేదు.

"నువ్వూ వొచ్చేయ్‌రా. మేం లేక పోతే నువ్వెట్లా వుండగలవ్? ఐనా ఆ మేస్టారి చాత దెబ్బలు తినటం ఆఖర్కమేమిటి నీకు" అన్నాడు తంబి.

"వొరే వెంకట్రావ్! నువ్వెందు మీ వాళ్లు వెతుక్కుంటారు"

"వాళ్లేం వెతుక్కోరు. నే నెట్లాగన్నా ఇంట్లోంచి పోవటమే వాళ్లకు కావల్సింది." అన్నాడు. ఇది కోత అని నాకు తెలుసు. మేము ఎంత చెప్పినా వాడు వినిపించుకో లేదు. ఆఖరకు నలుగురమూ కలిసి పోవటానికే నిశ్చయించు కొన్నాం.

"మనకు ముందు కొద్దిగా డబ్బుండాలా" అన్నాడు బుచ్చి.

"నా దగ్గిర మూడు రూపాయిలున్నై" అన్నాడు వెంకట్రావు ఛటాలున.

"మూడు చాలవు కానీ - ముందుగా మనం ఎక్కడన్నా దొంగతనం చెయ్యాలి"

"దొంగతనమా?" అన్నాను.

"అవును ఇప్పుడే దారి వెంబడి కొంతదూరం పోతే అక్కడ నల్లటి రాతి కొండలు కనుపిస్తాయి."

"అవును. అక్కడ ఎలుగు బంట్లు వుంటాయని చెబుతారు" అన్నాను.

"ఏడిశాయి గాని - అక్కడకు పోవాలి మనంముందుగా" అన్నాడు బుచ్చి.

"పోతే"

"పోతే - అక్కడ వొంటరిగా అనేకమంది పల్లెవాళ్లు తిరుగుతూ వుంటారు. కొండరాళ్లమధ్య మనం పొంచి వుంటాం. మనిషిరాగానే అడ్డగించి చంపెయ్యటం - డబ్బు లాక్కోటం - వాళ్ల దగ్గిర బాగా డబ్బుంటుంది."

"అమ్మోయ్" అన్నాడు వెంకట్రావు.

"వొరే - అటువంటి కేకలు లాభంలేదు. ఇహ మీదట మనం అన్నీ ఇటువంటి పన్లే చెయ్యవలసి వుంటుంది. ఆ డబ్బు వొచ్చిందంటే మనం అదిపట్టుకుని ఏ కలకత్తావో పోతాం. అక్కడ పేద్ద మేడలుంటాయి - బోలెడన్ని వుద్యోగాలుంటాయి - మనం అక్కడ చేరతాం. కావల్సినంత డబ్బు జీతంగా యిస్తారు. మనకు మేడలూ కార్లూ - మనం అక్కడున్నట్టు తెలియగానే మన వాళ్లు పరుగెత్తుకొచ్చి మన కాళ్ల మీదపడి క్షమించమంటారు" అన్నాడు బుచ్చి.

"బావుందిరా" అన్నాం అందరం.

"బయల్దేరుదామా?" అని లేచాడు వాడు.

అందరమూ లేచాం.

"వొరేయ్ - కొద్దిగా టిఫిన్ తినేసి పోదాంరా" అన్నాడు వెంకట్రావు. బాగానే వుంది. మూడు రూపాయలకు సరిపోయేట్టు నలుగురమూ కడుపునిండా తినేశాం. హోటలు దాటి చాలా దూరం వొచ్చేశాం.

"వొరే - ఇది చూశారా?" అన్నాడు బుచ్చిగాడు. వాడి చేతిలో నిగనిగ లాడుతూ వో పర్సు కనుపించింది!

"ఎక్కడిది రా?" అన్నాం ఆశ్చర్యంగా.

# వాళ్లూ, నేనూ

బుచ్చి బాబు చుట్టూ చూసి, చాలా గర్వంగా "నా పక్కన ఆ నల్ల లావాటి వాడు కూచున్నాడు కదూ హోటల్లో-వాడి జేబులోది. అందుకే ముందు నేను త్వరగా బయట పడ్డాను." అన్నాడు అసాధ్యుడల్లే వున్నాడు వీడు!

"దొరక లేదురా?" అన్నాడు తంబి.

"సీ మొహం. దొరికి పోతే ఇంకే ముంది? ఆఁవుండండి" అని బుచ్చిగాడు వొంటేలు పోసుకుంటున్నట్టు రోడ్డు ప్రక్కకుపోయి - డబ్బు జేబులో పెట్టుకుని - ఆ పర్సు కాలవలో పారేసి వొచ్చాడు.

"ఎంత వుందిరా?" అనడిగాను.

"లెఖ పెట్టలేదు. చూద్దాం"

నడుస్తూ చూశాం. పదహారు రూపాయలూ తొమ్మిదలణా చిల్లరా వున్నయ్!

"ఇంకేం లేవురా?" అన్నాడు తంబి.

"అదేవత్తో నొక ఆడదాని ఫోటో వొకటుంది. సినిమాస్టార్ అనుకుంటాను. ఇంకేదో కాగితాలున్నయ్. అవన్నీ ఈపాటికి సముద్రంలో కలిసి పోయి వుంటాయిలే" అందరం నవ్వుకున్నాం. గొప్ప వుషారుగా వుంది!

"వొరే - ఇప్పుడే వొస్తానుండండి." అని పరుగెత్తాడుబుచ్చి. మేం అట్లాగే నించున్నాం. మా వాళ్లు ఎవరన్నా కనబడతారేమోనని భయం. అంచాత రోడ్డు ప్రక్కగా మాట్లాడకుండా నించున్నాం. కాస్సేపటికి బుచ్చిగాడు పరుగెత్తుకొచ్చాడు.

"పదండ్రా పోదాం" అన్నాడు. బయల్దేరాం.

"అసలు ముఖ్యమయిన వస్తువులే మరిచి పోయినాం ఇవిగో చూడండి." అని బుచ్చి గాడు జేబులోంచి తీసి వో పొడుగాటి చిన్న కత్తి, లావుపాటి తాడూ చూపించాడు - "ఆ డబ్బులో ఇవి కొన్నాను"

"బావుందిరా" అన్నాడు సంతోషంగా తంబి గాడు.

"వొరేయ్-ఈపుస్తకాలొకట్రా మోత-" వెంకట్రావుకు బరువయి పోయి నట్టున్నయ్

"అవును. ఇంకా ఎందుకూ? పారేయండి." అంటూ తనే తీసుకుని బుచ్చి గాడు ఇద్దరి పుస్తకాలూ కాలవలో పారేశాడు. పెన్నూ పెన్సిలూ ఎందుకన్నా మంచిది వుంచమన్నాడు.

మూడు నాలుగు మైళ్లు చాలా వుత్సాహంగా నడిచి ఆ నల్లరాతి కొండల దగ్గరకు చేరు కొన్నాం. అప్పటికి పదో పదకొండో గంటలయి వుంటుంది. కొండలు చాలా ఎత్తున కనుపించినై రోడ్డు పక్కగా డిగి కొంత దూరం అడ్డంగా నడవాలి. నల్లటిరాళ్లూ - బండరాళ్లూ - అక్కడక్కడ చెట్లూ - దూరంగా నది ప్రవహిస్తున్నది. చాకలివాళ్లెవరో అక్కడ బట్టలు వుతుక్కుంటున్నారు. ఆ చుట్టుపట్ల అంతా మరింకెవడూ మనిషి కనిపించలేదు. రోడ్డుమీద దూరంగా వోబస్సు వొస్తూ కనిపించింది.

"మనం కలకత్తా పోయేవరకూ ఇహ మనఇల్లూ కాపురం అంతా ఇక్కడే" అన్నాను.

"భలే భలే" అని గెంతాడు తంబి.

"ఎందుకురా ఇక్కడ కాపురం? డబ్బు చిక్కేవరకేగా. ఈపూటాన్నే మనకు డబ్బొచ్చిందనుకో - కలకత్తా ఇప్పుడే పోతాం అన్నాడు బుచ్చి.

"వొరే - బొంబాయి పోతేనో? అని వో ప్రశ్న వేశాడు తంబిగాడు.

"ఎక్కడికన్నా పోతాం. కలకత్తాలో కొన్నాళ్లుండి బొంబాయి పోదాం" అన్నాను.

రోడ్డు ప్రక్కగాదిగి కొంత దూరం నడిచి కొండల కిందికి చేరుకున్నాం.

"వుండండి. ఇవి ముందు తినండి. తర్వాత కొండ ఎక్కొచ్చు" అని బుచ్చిగాడు మనిషికి రెండేసి పిప్పరమెంట్లు ఇచ్చాడు.

"ఎప్పుడు కొన్నావురా?" అని అడిగాడు వెంకట్రావు చప్పరిస్తూ. బుచ్చిగాడు మాట్లాడలేదు. కొండ నిండా ముళ్లపొదలు. తంబిగాడికి తప్ప మిగిలిన వాళ్లకు జోళ్లున్నయ్. వాడికి ఎక్కటం మహా కష్టంగా వుంది. మాటి మాటికీ ముళ్లుగుచ్చుకుంటూనే వున్నై.

"వొరేయ్ వుండ్రా నువ్వు. నేను పైకిపోయి నా జోడువిసుర్తాను. అది వేసుకుని వొద్దువు గాని" అన్నాడు బుచ్చి మంచిఆలోచనే. వాడూ వెంకట్రావూ ముందు ఎక్కారు. బుచ్చి ఎక్కినంత

నేర్పుగా వాడు ఎక్కలేక పోయినాడు. తర్వాత బుచ్చిగాడు జోడు తీసి కిందికివిసిరాడు. వొకటి మధ్యలో పడిపోయింది - వొకటి కింద పడ్డది. నేను ఎక్కి మధ్యలో పడ్డ దాన్ని మళ్ళీ విసిరాను. తంబిగాడు ఆ జోడు వేసుకుని ఎక్కాడు. మేం కూడా కష్టపడుతూ - జారిపోతూ జారిపోతూ ఎక్క గలిగాం.

"తాడు కాస్త పెద్దదయితే - ఈ చివర పైనకట్టి ఆ చివర కిందకట్టి దాన్ని పట్టుకుని సులభంగా ఎక్క గలిగి వుందుము వెధవతాడు - మనిషికి వురి పొయ్యటానికే గాని మరెందుకూ పనికిరాదు" అన్నాడు బుచ్చి.

కొండ రాళ్ళన్నీ తిరిగాము. మరి కాస్తపైకెక్కిచూస్తే మావూరంతా కనబడ్డది. ఎవరన్నా మమ్మల్ని చూస్తా రేమోనని రాతి ప్రక్క నుంచి చాటుగా నించుని చూశాం. కొండరాళ్ళన్నీ చాలా భయంకంగా వున్నై. అక్కడక్కడ గుహ లున్నై. ఎలుగుబంట్లు వాటిల్లోనే వుంటా యంటారు. ఐతే బుచ్చిగాడు వాటిల్లోకి వెళ్ళి వొచ్చాడు. వాడికి ఏ ఎలుగుబంటీ కనబడలేదుట - గబ్బిలాలు మాత్రం వున్నాయిట. రాళ్ళపైనుంచి అట్లాగే నడిచి అటు వెళ్ళాం ముందుగా బుచ్చిగాడు దారి తీస్తున్నాడు. కొంత దూరం వెళ్ళే సరికి 'భేష్' అని అరిచాడు వాడు.

"ఇక్కడ దొరికిందిరా మాంఛి ప్లేసు బ్రహ్మదేవుడు కనుక్కోలేడు రండి" అన్నాడు. అదొకకొండ గుహాల్లే వుంది. లోపల చాలా చీకటిగా వుంది.

"వుండండి - తమాషా చూద్దురు గాని." అని గుహాలో దూరాడు. లోపలకు పోయాడు. పోనుపోను ఆ చీకట్లో వాడు కనిపించనే లేదు! కాస్సేపటికి మా ప్రక్కనున్న వో సందుగుండా బయటకొచ్చి 'ఆహ్హాహ్హాహ్హా' అని నవ్వాడు.

"అరెరే - సొరంగం" అని చప్పట్లు చరిచాడు తంబి.

"వొరే - మేమూ వొస్తాంరా" అన్నాను.

"వూఁ పదండి"

"వొరే నువ్వు యిట్నుంచి రారా. - మేం అట్నుంచి వొస్తాం" అన్నాడు తంబి.

"అది లాభం లేదురా. కొద్ది దూరం పోయేటప్పటికి అక్కడ వంగి వెళ్ళాలి. వొఖమనిషి. పట్టడమే కష్టం" అన్నాడు బుచ్చి. వాడు ముందూ - వెనక మేమూ గుహ లోకి జొరబడ్డాం. లోపలంతా చీకటి. ఏదో వాసన. భయంకరంగా వుంది. పాములే వుంటాయో - ఏమిటుంటాయో అనిపించిందినాకు. ఐతే గట్టిగా అనలేదు. వూపిరి బిగించి అట్లాగే నడిచి ఇవతలకు వొచ్చాం. రాగానే తంబీ వెంకట్రావూ సంతోషంగా కేకలు వేశారు.

"వొరేయ్ ఈసారి ఇట్నుంచి అటు వొస్తార్రా" అని వెళ్ళాడుతంబిగాడు.

"పదరా కూచుందాం" అని గుహ మొదట్లోకిపోయి కూచున్నాం. ఎండ తీక్షణంగా వుండటం చేత - అక్కడ చల్లగా వుంది నది మీదనుంచి నీటిగాలి బాగా వొస్తున్నది. బుచ్చిగాడు చొక్కా విప్పేసి కూచున్నాడు. వెనకనుంచి తంబిగాడూ వొచ్చి కూచున్నాడు.

"వొరే - దాహంగా వుందిరా" అన్నాడు వెంకట్రావు.

"ఆ నదికి పోయి తాగిరండి" అన్నాను.

"అవున్రా - నాకూ దాహంగా వుందిరా" అని లేచాడు తంబి. ఇద్దరూ బయల్దేరారు.

"నేనూ తాగాలిరా" అనిబుచ్చిగాడు కూడా లేచాడు.

"ఐతే నేనూ వొస్తానుపద" అని నేనూ బయల్దేరాను. కొండ దిగి నదికిపోయి నీళ్ళుతాగాము. ఈ సారి ఇటు వేపు కొండదిగటం కష్టంగా లేదు. ముళ్ళుకూడా లేవు. ఎక్కటమూ సులభంగానే ఎక్కిపోయి మళ్ళీ మా వోటులో కూచున్నాం. బుచ్చి చొక్కావిప్పి రాతిపగులులో కత్తి గుచ్చి - దానికి చొక్కా తగిలించి "వొరేయ్, మనుషు లెవరూ రావటంలా?" అన్నాడు రాజశ్లే. అందరం చూశాం కాని ఎవరూ వొస్తున్నట్టు కనిపించ లేదు. రోడ్డు మీద బస్సులూ బళ్ళూ తిరుగుతున్నాయ్.

కాస్సేపటికి కొండకిందకి గొఱ్ఱెల్ని కాసుకుంటూ వొకడొచ్చాడు. వాడికి వొంటి మీద కట్టుకున్న చిన్న గుడ్డ తప్ప ఇంకేం లేవు. వాణ్ణే చంపెయ్యా లంటారు తంబీ, వెంకట్రావు. 'వాడిదగ్గర ఏమీ వుండదురా' అంటే వినిపించు కోరు. ఇంకెవరూ మనుషులు రావటం లేదు. రోడ్డు మీద మనుషులు - వొంటరిగానే తిరుగుతున్నారు గాని - అక్కడకు వెళ్ళి ఎట్లా చంపుతాం? కొండకింద




పెళ్లి బజారు

—మహ్మద్ సుల్తాన్ మొహిద్దీన్ (14) నెల్లూరు.

# ★ వాళ్లూ, నేనూ ★

నుంచి మనిషి ఒంటరిగా పోవాలి- వాడి దగ్గర డబ్బుండాలి - అతేనే కాని సాధ్యం కాదు!

మరి కాస్సేపటికి వెంకట్రావు నిద్రలో పడ్డాడు. తంబిగాడు ఇంకే వన్నా సొరంగాలున్న య్యేమో చూసొస్తానని వెళ్లాడు. నేనూ బుచ్చి కాస్సేపు మాట్లాడుకున్నాం. బుచ్చిగాడికి నిద్ర వొచ్చినట్టుంది. నేను మాత్రం ఆలోచించ సాగాను మేం ఇట్లా వొచ్చేశాం కదా మా వాళ్లు ఏమను కుంటున్నారు? ఈ పాటికి వెతుకుతూ వుంటారేమో! పాపం - పట్టు పరుపుల మీద పడుకునే వెంకట్రావు ఇవ్వాడీ రాళ్లమీదే నిద్ర పోతున్నాడు. ఇక్కడికి ఏ మనిషీ రాడు - మాకు డబ్బారాదు - ఏం చెయ్యాటం? గుండెల్లో దిగులు ప్రారంభ మయింది. ఆకలి కూడా వేస్తున్నది. మంచినీళ్లు తాగితే తగ్గుతుం దేమోనని లేచాను. తంబిగాడు

రొప్పుతూ వొస్తూ "వొరేపాము రా" అన్నాడు. ఎక్కడన్నాను.

"అటు - వొకటి కాదు చాలా వున్నట్టున్నయ్. చూద్దామా?"

"ఎందుకురా? పద, మంచినీళ్లు తాగుదాం"

ఇద్దరం వెళ్లి నీళ్లు తాగాం. ఎండ చాలా తీవ్రంగా వుంది. వొంటి గంట ఐవుంటుంది. నెత్తి మాడుస్తున్నది.

"వొరే - నీకు ఆకలి కావటం లేదురా?" నెమ్మదిగా అడిగాడు తంబి.

"ఏం - ఎందుక్కావటం లేదూ? కాని... ఇంటిదగ్గర మన గురించి ఏమనుకుంటారో - "

"అవున్రా" అని ఏదో అనబోయి వూరుకున్నాడు. మా ప్రక్కనుంచి వో చాకలి మూట పట్టుకుని పోతున్నాడు. వాణ్ని చంపేసి మూటలాక్కుని ఆ బట్టలు అమ్మేస్తే డబ్బొస్తుందన్నాడు తంబి. నేను నీరసంగా నవ్వాను. ఇసుకలో వాడి కాళ్లు మాడినై! ఈసారి కొండ ఎక్కటం చాలా కష్టమయి పోయింది.

పదిహేను రోజులు తిండి మానేస్తే ఎట్లా వుంటుందో అట్లా వుంది నాకు. నెమ్మదిగా ఎక్కాం. వాళ్లు చాలా నిద్రలో వున్నారు. మేము కూచుని బాతాఖానీలో పడ్డాం. ఐతే ఆ బాతాఖానీలో ఏమీ వుత్సాహం లేదు. పొద్దున్న వున్న సంతోషం అంతా ఏమై పోయిందో! మా 'కలకత్తా ప్రయాణం' ఆ మాటలన్నీ పోయి - కాఫీ హోటల్సు మీదికీ - ఇంటి మీదికీ పోయినయ్ మా మాటలు! కాస్సేపటికి "పట్టుకో - చంపు" అని నిద్రలో కేకలు వెయ్యటం మొదలెట్టాడు బుచ్చి. మాకు భయంవేసి లేపాం. వాడికో బ్రహ్మాండమయిన కలొచ్చిందట. అంచాత అట్లా కేకవేశానన్నాడు. ఆ కలేమిటో చెప్పాడు గాని వినే వుత్సాహం నాలో ఎప్పుడో చచ్చింది!

"ఏంరా ఇంతవరకూ ఎవడూ రాలేదూ" అన్నాను.

"వొచ్చిందాకా ఇక్కడ వుండాల్సిందే" అన్నాడు బుచ్చి.

"మరి ఆకలి?" అని చూచాడు తంబి.

"నీ మొహం! ఆకలయితే అంతే. ఈ కాస్సేపటికే ఇట్లా ఐపోతే తర్వాత ఏంచెయ్యగలవ్? కావాలంటే డబ్బుంది - పోయి కొనుక్కొని తిను." అన్నాడు బుచ్చి.

అవును నిజమే. ఆ డబ్బు తీసుకుని పోయి కొనుక్కోవచ్చు. కాని - వూళ్లోకి పోవాలి! వూళ్లోకి పోతే మళ్ళీ యిక్కడికి రావటం అంటూ వుండదు. - పట్టుకుంటారు. పట్టుకుంటారా - ఏమో - శనివిరగడయి పోయిందని వూరుకోనూ వొచ్చు. ఏమయినా - వెళ్ళ లేదు వూరుకున్నాం,

మా మాటల్లో వెంకట్రావు ఎప్పుడు లేచాడో మేం గ్రహించలేదు.

"వొరే - ఆకలిరా" అన్నాడు చిన్న పిల్లాడల్లే.

బుచ్చి వెకిలిగా నవ్వి "భరించాలి మరి" అన్నాడు.

"దాహం" అన్నాడు మళ్లీ.

"నీళ్లు తాగితే తగ్గుతుంది"

నేనూ వెంకట్రావూ నీళ్ళకోసం దిగాం. వాడు దార్లో చెప్పాడు - వాడికి ఆకలి చాలా తీవ్రంగా వుందట - ఇంటికి పోతానన్నాడు!

"అప్పుడేన్రా?" అన్నాను.

"వొద్దురా - నాకు భయంగా వుంది"

"ఇంటికి వొకడివీ పోగలవా?"

"హాఁ"

"సరే నీయిష్టం" అనేశాను.

కొండపైకి ఎక్కి వాళ్ళతో ఈ మాట చెప్పాను. బుచ్చిబాబు వాడికి ఎంతో చెప్పి చూశాడు. వాడు వినలేదు!

"చూశావా - మొదటవిన్నావు కాదు. సరే వెళ్లు. కాని మా సంగతి మాత్రం ఎవరితోనూ చెప్పకు."

"ఛస్తే చెప్పన్రా"

"వొట్టు"

"వొట్టు"

వెంకట్రావు బయల్దేరాడు. వాడు పోతుంటే నాకేమిటో అనిపించింది. వాడి మొహం ఇంకాస్సేపుంటే ఏడుపు లంకించేట్టుంది. వాణ్ని సాగనంపటానికి నేనూ కొండదిగాను.

"వొరేయ్ - ఆకలి దంచేస్తోంది" అన్నాడు.

"ఇంటికి పోయి భోంచెయ్"

ఇంతలో ఖాళీగా - వాడి అదృష్టం అన్నట్టు, వో బండీ వొస్తూ కనిపించింది. నాకో ఆలోచన తట్టింది. వెంకట్రావు నడిచి వొకడూ ఇంటికి పోలేడు. శక్తికూడా లేదు. ఆ బండి ఆపి ఎక్కమని ఇంటికి పోయాక డబ్బు లిచ్చేయమన్నాను.

"వొరే - కలకత్తా వెళ్ళగానే వుత్తరం రాస్తారుకదూ?" అన్నాడు బండిలో కూచుని.

"వో - తప్పకుండా"

వొరే - వొస్తే సెలవుల్లో ట్రయిన్‌లో వొస్తాను. వాళ్ళతో చెప్పు"

"అట్లాగే రా"

"వొరే - కొండమీద రాత్రి జాగర్తగా వుంటారు కదూ - అన్నట్లు - మీరు ఇక్కడున్నట్లు ఎవ్వరికీ చెప్పను నాకు అసలు తెలియనే తెలీదంటాను. వొస్తాను మరి..." అన్నాడు వుత్సాహంగా. మా మాటలు విని బండీవాడు మా యిద్దరికేసీ చిత్రంగా చూసి బండి తోలాడు. బండి బయల్దేరింది వాడు వెళ్ళి పోతూవుంటే అట్లాగే నిలబడి చూస్తూ వుండి పోయాను. నాకు చెప్పలేనంత దిగులేసింది. ఈ సారి కొండ ఎక్కటం చాలా కష్టమయి పోయింది మధ్యలో వొకటి రెండు సార్లు కూచోవాల్సి వొచ్చింది కూడా! నేనూ ఇంటికి పోతే బావుణ్ణని పించింది. ఇంట్లో మా అమ్మా అన్నయ్యా అందరూ గుర్తొచ్చారు. శాంతకూడా గుర్తొచ్చింది. నా గురించి ఏమనుకుంటున్నదో! కాఫీ వేళకూడా ఐంది. ఎన్నాళ్లు ఇట్లా కాలక్షేపం చేస్తాం? -

నెమ్మదిగా ఎక్కాను. "వెళ్లిపోయాడ్రా?" అనడిగాడు తంబి. "ఆఁ" అన్నాను

బుచ్చిగాడు లేచి బయటికొచ్చి చుట్టూ చూసి - "దీంతస్సాగొయ్యా వొకడూ కనుపిండ్రా" అన్నాడు. నేను అట్లాగే జేరబడ్డాను.

బాగా సాయంత్రమయి పోయింది నది వొడ్డున చాకళ్లందరూ మూటలు పట్టుకుని ఇళ్లకు పోతున్నారు. పక్షులుకూడా ఎక్కడినుంచో వొస్తూ గూళ్లకు పోతున్నయ్ చీకటి పడటానికి సిద్ధంగా వుంది. రోడ్డుమీద మనుషుల సంచారం కూడా తగ్గిపోయింది. నాకు భయం వేసింది. ఈ రాత్రి ఈ భయంకర ప్రదేశంలో - ఆకల్తో - ఎట్లా వుండటం?

"వొరేయ్ పోతాన్రా" అన్నాను లేచి నిలబడి జంకుతూ.

"ఎక్కడికి? అన్నాడు బుచ్చి.

"ఇంటికి. నన్ను ఆపకు. నాకు చాలా దిగులుగా వుంది. భయంగా కూడా వుంది. ఇంటికి పోదాం పద. శ్రద్ధగా చదువుకుందాం - మేష్టారు ఎందుకుకొడతారో-ఇంట్లో ఎందుకు తిడతారో - చూద్దాం" అన్నాను గట్టిగా. వాడు వెకిలిగా నవ్వాడు. "నేను రాను నీయిష్టం. వీడుకూడా వొస్తాట్ట - ఇద్దరూపోండి" అన్నాడు దర్జాగా.

"నువ్వొఖడివీ వుంటావురా?" అన్నాడు తంబి.

"నిక్షేపంగా"

"వొరేయ్ - వీలయితే ఇంటికి పోయి భోంచేసి మళ్ళీ వొస్తాలే" అన్నాడు తంబి. మేము బయల్దేరాం!

"బుచ్చీ... నామాట విను... నువ్వుకూడా" అన్నాను.

"ఛప్... రేప్పొద్దున్న ఏ కలత్తాలోనో ఏ బొంబాయిలోనో వుంటే అప్పుడు చూట్టానికి మీరే వస్తారు" అని వాడి గుహాలోకి చొచ్చుకుపోయాడు!

"సరే నీ యిష్టం" అని దిగాం మేము దిగుతూవుంటే దూరంగా నక్కలకూతలుకూడా వినబడ్డయ్! అరే-వీడు ఎట్లావుంటాడు?

ఎట్లాగో కాళ్ళీడ్చుకుని వూరు చేరుకున్నాం. తంబి వాళ్ళింటికి పోయాడు. నేను యింటికొచ్చేసరికి వీధిగుమ్మంలో మా అమ్మ నించుని వున్నది. నన్ను చూడగానే ఏడుపొచ్చినట్టయింది! "చెప్పకుండా ఎక్కడికి పోయావురా?" అన్నది నెమ్మదిగా. నాకు మాటరాలేదు. లోపలకుపోయాను. స్నానంచేసి బట్టలు మార్చుకుని జరిగిన సంగతంతా అమ్మకు చెప్పాను. బుచ్చిగాడి సంగతిమాత్రం చెప్పలేదు. అంతావిని—"అదేం ఖర్మంరా! నీ మంచికోసమే కదుట్రా తిడతాము? సరే - అన్నానికి లే... నీకోసం అన్నయ్య పోలీసు రిపోర్టు కూడా ఇస్తానన్నాడు" అన్నది అమ్మ.

భోజనం చేస్తూవుంటే శాంత వొచ్చింది. నేను చూసి వూరుకున్నాను—ఏమీ మాట్లాడలేదు.

"ఎప్పుడొచ్చాడండీ" అన్నది అమ్మతో.

"ఇప్పుడే" అన్నది అమ్మ.

శాంత కూచుని "ఎక్కడికెళ్లావు?" అని అడిగింది.

"ఎక్కడికీ లేదు"

"మీ నలుగురిగురించీ స్కూల్లో ఎట్లా చెప్పుకుంటున్నారో తెలుసా? పాపం! మీమీద మాష్టారు ఎంతో జాలిపడ్డారు." అన్నది. భోజనం కానిచ్చి బయటికొచ్చి శాంతతో జరిగినసంగతి చెప్పాను. కొండమీద దెయ్యాల్ని

(48-వ పేజీ చూడండి)